Set - II

వార్షిక పరీక్షలు ఏప్రిల్ - 2011

తరగతి : 7వ విషయముః సాంఘిక శాస్త్రం

మాధ్యమం : తెలుగు మార్కులుః 100 సమయం : గం.02.30 ని.

==========

పార్ట్ -A

Time: 2.00 Hrs **Marks : 70**

I. ఈ క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలిమ్ము

I. విషయావగాహన **(8x5=40)**

1. హైద్రాబాద్ కన్నా విశాఖపట్టణం ఎందుచే చల్లగా ఉండును?
2. దక్షిణ మిసిసిపి ప్రాంతంలో ప్రత్తి పండుటకు అనుకూలపరిస్థితులేవి?
3. ఢిల్లీ నుండి దౌలతాబాద్‌కు రాజధానిని మార్చడం వలన కల్గిన ఫలితాలేవి?
4. మధ్యయుగంలో మొగలుల పరిపాలన కన్నా పూర్వపు సామాజిక పరిస్థితులకు మొగలుల కాలంనాటి సామాజిక పరిస్థితులకు గల తేడాలేమిటి?
5. ప్రాథమిక హక్కులను ఏఏ సందర్భాలలో వినియోగించుకోవచ్చును?
6. లోక్‌అదాలత్‌ల వలన కలిగే లాభాలు ఏవి?
7. అడవులు అంతరించుకుపోతే కలిగే ఫలితాలు వివరింపుము?
8. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఏవి?

II. సమాచార నైపుణ్యాలు **(3x5=15)**

క్ర. సం.	పాలించిన రాజవంశాలు	పరిపాలన విధానం	ఆర్థిక వ్యవస్థ	సామాజిక వ్యవస్థ	కళలు, కట్టడాలు
1	ఢిల్లీ సుల్తాన్‌లు	ఖురాన్ అనుసరించి పాలన, రాజ్యాన్ని ఇక్తాలుగా, విభజన. సైన్యం అశ్వ, గజ, పాదాచారులు, జాగిర్దారి వ్వవస్థ అమలు	మార్కెట్ సంస్కరణలు, సైనికులకు జీతాలిచ్చే పద్ధతి, రాగి నాణేల ముద్రణ, పరిశ్రమల స్థాపన, పట్టు, నూలువస్త్రాలు, ఎగుమతి, పంట కాల్వల నిర్ధారణ	హిందువులు అధికం, ముస్లీంలు తక్కువ సరి అయిన అవగాహన లేదు. ఇస్లాం నందు సున్నీలు, షియాలు స్త్రీలు పరదా పద్ధతి సతీ ఆచారం	కుతుబ్‌మినార్
2	మొగలు సామ్రాజ్యం	కేంద్రీకృత పరిపాలన, రాజ్యం-సుభాలుగా విభజన, మున్సబ్‌దారి విధానం, అక్బర్ ప్రవేశపెట్టిన రైతువారి పద్ధతి స్థాపన, భూమి సర్వే - శిస్తు నిర్ణయం, భూమి హక్కు పట్టాలు	పంచదార, ఇనుము పరిశ్రమల స్థాపన నౌక నిర్మాణ, ఇత్తడి, వస్త్ర పరిశ్రమలు స్థాపన, నల్లమందు, నీలిమందు, నేతబట్టలు, సుగంధ ద్రవ్యాలు, ఎగుమతి	కూలివ్యవస్థ ఆవిర్భావం, ఉపకులాలు, అంటరాని వారు, బౌద్ధులు, జైనులు, శిక్కులు, పార్శీలు, క్రైస్తవులు, హిందువులు, ముస్లీంల, మధ్య సమైక్యత, పరదా పద్ధతి, సతీ సాంప్రదాయం	ఇబదత్ ఖానా, పంచమహల్, జోద్‌భాయి భవనం, తాజ్‌మహల్, మోతీ మసీదు, ఎర్రకోట, జుమ మసీదు

పై పట్టిక ఆధారంగా క్రింది ప్రశ్నలకు సమాధానాలిమ్ము

1. ఢిల్లీ-సుల్తానులు మరియు మొగలు సామ్రాజ్య కాలంలో సామాజిక వ్యవస్థలో గల పోలికలు ఏవి?
2. ఢిల్లీ-సుల్తానులు మరియు మొగలు సామ్రాజ్య కాలంలో ఆర్థిక వ్యవస్థలో గల తేడాలు ఏవి?
3. మొగలు సామ్రాజ్యం గురించి ఐదు వాక్యాలు రాయండి.

III. పట నైపుణ్యాలు (2x5=10)

A. పటంలో గుర్తించుట (5 మార్కులు)



ప్రపంచపటంలో ఈ క్రింది వాటిని గుర్తించండి.

1. కెనడా 2. బ్రెజిల్ 3.జపాన్ 4.బేరింగ్ జలసంధి 5.పనామా కాలువ

B. పటాన్ని చదువు (5 మార్కులు)

1. భారతదేశ పటాన్ని పరిశీలించి పశ్చిమ తీర రాష్ట్రాలను రాయండి.

IV. సామాజిక అంశాల ప్రతిస్పందన / ఆలోచింపజేసే ప్రశ్నలు (5 మార్కులు)

1. పారిశ్రామిక కాలుష్యం వల్ల కలిగే అనర్థాలేవి? మరియు ఆ కాలుష్యాన్ని నిరోదించుటకు ఎవరిని సంప్రదించాలి? (2 మార్కులు)
2. సమాజంలో భిన్నత్వంలో ఏకత్వం ఏఏ సందర్భాలలో కన్పిస్తుంది? నీవంతు కర్తవ్యంగా నీవు ఏమి చేస్తావు? (2 మార్కులు)
3. ప్రజల సంక్షేమం కొరకు మన రాజ్యాంగం కొన్ని మార్గదర్శక సూత్రాలనిచ్చింది. వీటిని ఆదేశ సూత్రాలు అంటారు. దీనిపై ఆలోచింపజేసే ప్రశ్నను తయారుచేయండి. (1 మార్కు)